01ATP20F.qxd:01ATP20F.qxd 21/06/26 10:50 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 21 జూన్ 2026 పేజీలు : 04

గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చింది
రూ.9.75 లక్షల కోట్లు అప్పు..!

- అప్పులు తీరుస్తూ, వడ్డీలు కడుతూ, ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం
- ఆర్థిక మంత్రిగా తనకు కుటుంబాలు నడిపే తల్లులే స్ఫూర్తి ప్రదాతలు
- సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- రూ.188.67 కోట్ల జిల్లా మెగా చెక్కులను ఆవిష్కరించిన మంత్రి

వి.కొత్తకోటలో జరిగిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ , రూ.188.67 కోట్ల మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

గత ప్రభుత్వం తమకు వారసత్వంగా 9.75 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఇవ్వగా వాటిని తీరుస్తూ..వడ్డీలు కడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి దినదిన గండంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం వి.కొత్తకోట గ్రామంలో శనివారం సాయంత్రం జరిగిన అన్నదాత సుఖీభవ కింద మోదటి విడతగా 2026-27కుగాను, పీఎం కిసాన్ 23వ విడత కింద రైతుల ఖాతాల్లోకి డబ్బు జమచేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత పశ్చిమ బెంగాల్ రాష్ట్రం తారకేశ్వర్ హుగ్లీ నుండి పీఎం కిసాన్ పథకం నగదు విడుదలలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామం నుంచి అన్నదాత సుఖీభవ కింద మోదటి విడత నగదు విడుదలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. అనంతరం అనంతపురం జిల్లాలోని 2,75,642 మంది రైతుల ఖాతాల్లోకి 188.67 కోట్ల రూపాయలు జమ చేసే మెగా చెక్కును, ఉరవకొండ నియోజకవర్గంలోని 47,860 మందికి రైతులకు 32.96 కోట్ల రూపాయలు జమ చేసే మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తిమ్మరాజు అధ్యక్షతన, ఉరవకొండ ఏడీఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సభా కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాను జిల్లాకు మోదటి కూలీగానే పనిచేస్తానన్నారు. ప్రజలు గత ప్రభుత్వంలో జరిగిన వేధింపులు, కష్టాలకు విసిగి వేసారిపోయి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమికి నేతృత్వం వహించిన నారా చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో రాష్ట్ర చరిత్రలో ఎక్కడూ లేనంత మెజార్టీలతో గెలిపించారన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. ఆర్థిక మంత్రిగా తనకు కుటుంబాలను నడిపే తల్లులే స్ఫూర్తని వారు అందుబాటులో ఉన్న డబ్బుతో ఎలా కుటుంబాలను నడుపుతారో అలాగే ఉన్న నిధులతో అన్నీ సమకూర్చే బాధ్యతలను నిర్వహిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ-పీఎం కింద మోదటి విడతగా 3,125 కోట్ల రూపాయలను జమ చేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని అందుకే హంద్రీనీవా ప్రధాన కాలువను రికార్డు సమయంలో వెడల్పు చేయించారన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నమ్మి కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని వివరించారు. పలువురు నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను గజ మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సాలురెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ ప్రేమ్‌చంద్, ఏపీఎంఐ పీడీ రఘునాథరెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, బెలుగుప్ప మండల వ్యవసాయాధికారులు పెన్నయ్య, రామకృష్ణుడు, మధుకర, పృథ్వీ, ఏఈవోలు భరత్, రామన్న, కైలాష్, ప్రియాంక, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులున్నా..
జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

- జర్నలిస్టులకు పింఛన్, పక్కా ఇళ్లు, ప్రమాద బీమా కోసం కృషి - రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయూ జాతీయ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి మొమెంటో అందజేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు మొమెంటో అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 20 (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా జర్నలిస్టులకు పింఛన్, పక్కా ఇళ్లు, ప్రమాద బీమా సౌకర్యం లాంటి న్యాయమైన కోర్కెలు.. వాటి పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సమాజంపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం నిర్వహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు. సిఎం చంద్రబాబు అనుభవంతో ఇప్పుడిప్పుడే ఆర్థిక పరిస్థితిని గాడిలో పెతున్నాం.. వచ్చే ఆదాయం ఒకటో తారీఖున జీతాలు, పింఛన్లకే సరిపోతుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులు గత ప్రభుత్వం చేసిన వడ్డీలకే సరిపోవడం లేదు అన్నారు. అయినా.. న్యాయమైన జర్నలిస్టుల డిమాండ్లు సీఎంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియా వల్ల సమాజానికి ఎంత మంచి ఉందో.. అంతకంటే చెడు ఎక్కువగా ఉందన్నారు. భావాప్రకటన స్వేచ్ఛ ఉందని ఇతరుల హక్కులకు భంగం కలిగించరాదన్నా రు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యతగా పని చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ నాది కూడా జర్నలిస్టుల కులమని, జర్నలిస్టుగా పని చేసిన నాకు వాళ్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు నాకు బాగా తెలుసు అన్నారు. వారి సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కృషి చేయాలని అన్నారు. సోషల్ మీడియా మంచికి వాడుకోవాలని, ఈనాడు జర్నలిస్ట్స్ బ్యాచ్ అందరం వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని.. ఎన్నో మంచి విషయాలు, అంశాలపై చర్చ ఉంటుందన్నారు.

సోషల్ మీడియాను రద్దు చేయాలని కాదు ఐజేయు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి...

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయూ జాతీయ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల కలిగే ప్రయోజనాలు, దుస్స్వభావాలు వివరించారు. భావాప్రకటన స్వచ్ఛ దృష్ట్యా సోషల్ మీడియాను రద్దు చేయాలనడం సరైంది కాదని. అయితే నియంత్రణ ఉండాలని అన్నారు. ఐజేయూ జాతీయ సెక్రటరీ జనరల్ సోమసుందర్ మాట్లాడుతూ సోషల్ మీడియాను సమాజం హితం కోసం ఉపయోగించాలని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు పింఛన్, ప్రమాదబీమా, పక్కా ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఐజేయూ ప్లీనరీలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీఎం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు గా సహకారాలు అందిస్తామని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ బాబు, అనంతలక్ష్మి విద్యాసంస్థల చైర్మన్ అనంత రాములు,రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ కేఎం షకీల్ షఫీ, ఐజేయూ కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్. భోగేశ్వర్ రెడ్డి, ఏపీడడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్ జిల్లా యూనియన్ నాయకులు నాగేంద్రనాథ్‌రెడ్డి, చౌడప్ప, కె.పి.కుమార్, రసూల్, చలపతి, ప్రభాకర్‌నాయుడు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..

- జిల్లాలో 2 కోట్ల 35 లక్షల మంది రైతులకు 179 కోట్లు జమ - వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పంటల దిగుబడి పెంచాలి. - ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి. - అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి , పల్లె రఘునాథ్ రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్.

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ చెక్కును లాంచ్ చేస్తున్న దృశ్యం

కొత్త చెరువు, జూన్ 20 ప్రభాతవార్త.

రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన లక్ష్యయమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం అన్నపూర్ణగా పిలవబడుతున్న ఆంధ్ర రాష్ట్రం కి రైతులు వెన్నెముకగా నిలుస్తున్నారు ఆధునాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి లాభ సాటి వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు . కొత్త చెరువు లో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ (రైతన్న మీ కోసం) 202627" తొలి విడత నగదు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పంటల దిగుబడిని పెంచుకోవాలని రైతులకు సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను దగా చేసిందని, ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టేందుకు ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మిగతా 4 లో...

చేసింది ఏమీలేక.. చెప్పుకునేందుకు ఏమీ రాక వ్యక్తిగత విమర్శలు

- జిల్లా అభివృద్ధికి ఏం చేశారని సంబరాలు - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో చేసింది ఏమీలేక చెప్పుకునేకి ఏమీ రాక వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసి డైవర్ట్ పాలిటిక్స్ కూటమి నేతలు చేశారని వైసిపి జిల్లా అనంత వెంకటరామిరెడ్డి విమర్శించా రు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా అనంతపురంలో విజయోత్సవ సభ నిర్వహించా రని, అయితే విజయోత్సవసభ కాదని, ప్రజలను వంచించేసభఅని విమర్శించారు.ప్రభుత్వం తరు పున ఏర్పాటు చేసిన సభకు హాజరైన కలెక్టర్‌ను టిడిపి కార్యకర్తగా మార్చేశారా అని విమర్శించా రు. రెండేళ్లపాలనలో ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేద ని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని, నిరుద్యోగభృతి అందించలేదని, పెట్టుబడి ఇవ్వలే దని, ఇన్ని వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు విజయోత్సవ సభపేరిటప్రజలను వంచించే ప్రయ త్నంచేశారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. అదే విధంగా జిల్లా రైతాంగాన్ని పట్టించు కోలేదన్నారు. రాజధాని పేరుతో అమరావతిలో ఆర్గనైజ్డ్ అవినీతి జరుగు తున్నా రాయలసీమకు కూటమి పాలనలో ప్రత్యేక నిధులు తీసుకురాలేక పోయారని ఆయన మండి పడ్డారు. హంద్రీనీవా లైనింగ్ పేరిట అవినీతి పనులు చేయడంతో లైనింగ్ కొట్టుకుపోయిందని విమర్శించారు. డిఎస్సీ నియామకాన్ని అక్రమానికి నిలయంగా మార్చారని మండి పడ్డారు. వైసిపి హయాంలో 1,30,000 సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసినా ఒక్క ఆరోపణ కూడా రాలేదన్నారు. జిల్లాలో రైతులకు రెండేళ్లుగా ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ ఇవ్వలేక పోయారని, గత ఏడాది ఎరువులు కూడా పక్కదారి పట్టారని, దీనిపై చేపట్టిన విచారణ నివేదిక కూడా బయటికి రాలేదన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, సాంస్కృతిక విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గుజ్జల నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారీ సేవా కార్యక్రమాలకు కెవిఆర్ శ్రీకారం

వైద్య పరికరాలు అందిస్తున్న కె.వి.ఆర్. , ప్రెస్ క్లబ్ లో శంకుస్థాపన పూజ

హిందూపురం జూన్ 20 ప్రభాతవార్త

నాలుగు దశాబ్దాలుగా హిందూపురం నియోజ కవర్గం రాజకీయ రంగంలో విశేష సేవలు అంది స్తున్న సీనియర్ నేత, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి (కె.వి.ఆర్)జన్మదిన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఒకే రోజు దాదాపు పది లక్షల రూపాయలు విలువైన సేవా కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించేం దుకు కెవిఆర్ తన సొంత నిధులు రూ. 4 లక్షల వ్యయంతో ఆధునిక పరికరాలను కొనుగోలు చేసి విరాళంగా ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. లాంఛనంగా వాటిని ఆసుపత్రి సూపర్డెంట్, డాక్టర్ల కు అందజేశారు. అపస్మారక పరిస్థితుల్లో ఆస్పత్రి కి వచ్చే రోగులకు ఉన్నత వైద్య చికిత్సలు అందిం చేందుకు ఈ ఆధునిక పారామీటర్ పరికరాలను సద్వినియోగం చేయాలని కెవిఆర్ కోరారు. అక్కడి నుంచి హిందూపురం ప్రెస్ క్లబ్ కు చేరుకొని భవనం పైన రెండు అదనపు గదులను సొంత నిధులతో నిర్మించేందుకు కె.వి.ఆర్. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో బర్త్డేకేక్‌కట్‌చేసి తదుపరి మీడియా ప్రతినిధు లు కెవిఆర్‌ను కృతజ్ఞతాపూర్వకంగా ఘనంగా సత్కారం చేశారు. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు జె. ప్రకాష్, రాంప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, ప్రశాంత్ మొదలగు వారు

ఘనంగా జన్మదిన వేడుకలు

కె.వి.ఆర్ ను సత్కరిస్తున్న దృశ్యం

పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక హిమాని కోల్డ్ స్టోరేజ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భారీకేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శ్రీకంఠపు రం, సూగురు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మొదలగుచోట్లకూడా కె.వి.ఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మాజీవైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కేటీశ్రీధర్, కొటిపిహనుమంతరెడ్డి, నాగభూష ణరెడ్డి, ఉదయ్ శెట్టిపల్లి జగన్, రాజారెడ్డి, బసిరెడ్డి, కృపాకర్‌రెడ్డి మొదలవారి పాల్గొన్నారు.

రైతుల కష్టాలు తీర్చే మన పెద్దన్న చంద్రన్న..

- ఎమ్మెల్యే పరిటాల సునీత - అన్నదాత సుఖీభవ కింద నియోజకవర్గంలో 51,496 మందికి రూ.35.12కోట్లు విడుదల



మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, జూన్ 20 ప్రభాతవార్త

రైతులకు ఏ కష్టం వచ్చిన ఒక పెద్ద అన్న లాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో అన్నదాత సుఖీభవపీఎం కిసాన్-2వ ఏడాది నిధుల విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ ఈ ఏడాదికి సంబంధించి మొదటి విడుత నిధులు విడుదల చేస్తూ మెగా చెక్కును రైతులకు అందజేశారు. అలాగే జూన్ 20వ తేదీని రెవెన్యూ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా కేక్ కట్ చేసి రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏడాదికి ఒక్కో రైతుకు రూ.20వేల చొప్పిన సాయం చేస్తున్నట్టు వివరించారు. ఇందులో మొదటి విడత రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు, కేంద్ర ప్రభుత్వం 2 వేలు కలిపి మొత్తం 7వేలు రైతుల ఖాతాలో జమ చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 47 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఈ పథకం ద్వారా 3వేల 126కోట్ల రూపాయలు నగదు జమ అయిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 51 వేల 496 మంది రైతులకు గాను 35.12 కోట్లు జమ చేసినట్టు చెప్పారు. ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ రైతులకే కాకుండా అన్ని వర్గాలకు సాయం చేస్తోందని అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులు కచ్చితంగా పంటలు సాగు చేయాలన్నారు. వేరుశనగ మాత్రమే కాకుండా నవధాన్యాలలో ఏవో ఒక రెండు రకాల పంటలను కచ్చితంగా సాగు చేయాలని సూచించారు. ఎవరూ పంటలను బీళ్లుగా వదిలివేయవద్దన్నారు. రైతులు పంటలు సాగు చేస్తేనే రుణాలు, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. రాప్తాడు మండల కేంద్రంలో రైతుల కోసం ప్రత్యేకంగా ఒక రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 10 సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించారని వివరించారు. రైతుల కోసం, రైతుల పక్షాన ఈ ప్రభుత్వమే ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ ఎంతో ముఖ్యం
- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జూన్ 20 ప్రభాతవార్త

మొక్కలు నాటడమే కాదని వాటి సంరక్షణ కూడా ఎంతో ముఖ్యమని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో శనివారం స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాంగణాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సిఈఓ విజయలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహద పడుతాయన్నారు. జడ్పి సిఇఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా ప్రతి ఉద్యోగి మొక్కలను నాటాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు అందించే విలువైన ఆస్తి వచ్చదనం మాత్రమే నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డిప్యూటీ సీఈఓ మల్లికార్జున, ఇన్‌చార్జ్ డిడిఓ యోగానందరెడ్డి, జడ్పి కార్యాలయ ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

02ATP27.qxd:02ATP27.qxd 21/06/26 10:40 PM Page 1

మొహరం పండుగను శాంతియుతంగా నిర్వహించాలి

కళ్యాణదుర్గం పట్టణ సీఐ హరినాథ్

పీర్ల చావిడి నిర్వహణదారులతో మాట్లాడుతున్న పట్టణ సీఐ హరినాథ్

కళ్యాణదుర్గం టౌన్ ,జూన్ 20, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో జరుగుతున్న మొహరం పండుగ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పీర్ల చావిడి నిర్వహణదారులతో శనివారం కళ్యాణదుర్గం పట్టణ సీఐ హరినాథ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. మొహరం ఉత్సవాల సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గలాటాలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరస్పర సహకారంతో పండుగ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా సమస్యలు సృష్టించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హరినాథ్ హెచ్చరించారు. పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకొని కళ్యాణదుర్గం మంచి సంప్రదాయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీర్ల చావిడి నిర్వహణదారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలాలయం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

డి. హిరెహాళ్ జూన్ 20 ప్రభాతవార్త

బాలాలయం ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకు న్నారు. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామం లో భక్తులు బాలాలయం ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో బాలాలయం ఆంజనేయస్వామి విగ్రహం ను వేకువ జామునే జలంతో శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారికి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు, పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

అంగన్వాడి కేంద్రంలో సేవలపై ఎంపీడీవో జిలాని భాష సంతృప్తి

శెట్టూరు, జూన్ 20 ప్రభాతవార్త

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మండలంలోని స్థానిక అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీఓ జిలాని భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు నమోదు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను పరిశీలిం చారు. చిన్నారులకు నాణ్యమైన సేవలు అందుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాల ని, పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన వారికి చేరవేయాలని ఆదేశించారు.

కోనాపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ రోజు కొండాపురం గ్రామపంచాయతీపరిధిలోని కోనాపురం గ్రామంనందు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏకాంబరేశ్వరయ్య ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ డిఓ ప్రజలను ఉద్దేశ్నించి ప్రసంగిస్తు పర్యావరణాన్ని కాపాడ్నాల టే చెట్లను విరివిగా నాటాలని వాటిని రక్షించే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనిత మల్లి కార్జున రెవెన్యూ అధికారి వేణుగోపాల్ ఎం.ఎల్.హెచ్.పి సల్మా , మరియు తెలుగుదేశం నాయకులు ,సచివాలయ ఉద్యోగులు కిషన్, లింగరాజు,మల్లీశ్వరి,ప్రియాంక,శ్రీదేవి, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

కంబదూరు, జూన్ 20, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే వేడుకలను శనివారం తహశీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1786లో తొలిసారిగా బోర్డ్ ఆఫ్ రెవెన్యూ ఆవిర్భావం పురస్కరించుకొని రెవెన్యూ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. రెవెన్యూ శాఖ చరిత్ర, విశిష్టతను వివరించిన తహశీల్దార్, ఎప్పటికప్పుడు ప్రజలకు మరిన్ని మంచి సేవలను అందించేలా చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ నరసింహులు , ఆర్ ఐ నాగరాజు, వీఆర్వోలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్ బాలకిషన్

రెవెన్యూ శాఖ పరిపాలన పునాది...ప్రజల సంక్షేమానికి వారధి...

జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

నృత్య ప్రదర్శన చేసిన చిన్నారి ఇషిక ను సత్కరిస్తున్న జెసి మోర్య భరద్వాజ్, డిఆర్ఓ కొండయ్యలు

పుట్టపర్తి, జూన్ 20, ప్రభాతవార్త

రెవెన్యూ శాఖ పరిపాలనకు పునాది అని, ప్రజల సంక్షేమానికి ఒక వారధిలా పనిచేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ మంత్రి మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి రెవెన్యూ దినోత్సవాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ప్రజలకు అనుగుణంగా నిరంతర సేవలో మమేకమైన అతి పురాతనమైన శాఖ అని కొనియాడారు. ప్రస్తుత కాలంలో ఆధునిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులో ఉన్నందున, రైతాంగానికి మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ ఉద్యోగి ఆధునిక సాంకేతికతను అలవరచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది అందరికీ రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ శాఖకు సుదీర్ఘ సేవలు అందించిన విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జి. బి. విశ్వనాథ్,కె. గోపాల కృష్ణ,విశ్రాంత తహశీల్దార్ చలపతి,విశ్రాంత ఉప తహశీల్దార్లు అశోక్ గుప్తా, నాగార్జున శెట్టి, నారాయణ స్వామి విశ్రాంత జూనియర్ సహాయకులు బాబా, విశ్రాంత రెవెన్యూ అధికారి లక్ష్మి నారాయణ రెడ్డిలను సన్మానించారు. అలాగే జిల్లా సంయుక్త కలెక్టర్ మోర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి, సూపరింటెండెంట్లను ఘనంగా సత్కరించారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. డి ఆర్ వో కొండయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నటరాజ, ఉప తహశీల్దార్ వెంకట రెడ్డి తమ అద్భుతమైన పాటలతో అలరించగా నల్లచెరువు తహశీల్దార్ రవి నాయక్ ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కదిరి విలేజ్ రెవెన్యూ అధికారి చంద్ బాషా పాటలు, పెనుకొండ తహశీల్దార్ కె. స్వాతి కుమార్తె రిషిక చేసిన నృత్య ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పెనుకొండ, పుట్టపర్తి, కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారులు ఆనంద్ కుమార్, సువర్ణ, కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (కె. ఆర్.ఆర్.సి) పి. విజయ కుమారితో పాటు జిల్లాలోని 32 మండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది హాజరయ్యారు. అలాగే ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్, కార్యదర్శి కల్యాణ్ చక్రవర్తి, కోశాధికారి కె. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, చక్రపాణి, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, మండల కార్యాలయాల రెవెన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుదీర్ఘ సేవలందించిన రెవెన్యూ అధికారులను సత్కరిస్తున్న దృశ్యం

యోగాతోనే మానసిక ప్రశాంతత - సంపూర్ణ ఆరోగ్యం

-జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

గుత్తి కోటపై యోగా చేస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ యోగ అభ్యాసనం చేయడం వలన, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు, సంపూర్ణ ఆరోగ్యం ప్రశాంతత నెలకొంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా చారిత్రక ప్రాధాన్యత కలిగిన గుత్తి కోటపై శనివారం పర్యాటక శాఖ, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్లు తిప్పయ్య, నాగమణి, కళావతి, కృష్ణయ్య, రామకృష్ణలు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో పాటు, పర్యాటకశాఖ జిల్లా అధికారి ఓబులమ్మ, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ , మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా తదితరులు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు పురాతన కట్టడాల గురించి, వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన మానసిక ప్రశాంతత ఆరోగ్యంకు ఉపకరిస్తుందన్నారు. అనంతరం హాజరైన వారితో యోగ అభ్యాసం పట్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విశ్వజ్యోతి, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, నోడల్ అధికారి డాక్టర్ లాల్యానాయక్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ తిరుపతినాయుడు, గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే పద్మావతి, మండల పరిషత్ అధికారి ప్రభాకర్‌నాయక్, తహశీల్దార్ పుణ్యవతి, అర్బన్ సిఐ రామారావు, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి రవినాయక్, గుత్తి కోట పరిరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మెప్మా టెక్నికల్ నిపుణురాలు భవాని, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డిఇ హేమచంద్రలతో పాటుగా పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, విద్యార్థులు, ఆయా శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, పెద్దఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు.

తనిఖీల్లో తడాఖా చూపిన..సిఐ బోయ శేఖర్‌కు ప్రశంసలు

-జిల్లా ఎస్‌పి చేతుల మీదుగా...గోరంట్ల సిఐ బోయశేఖర్‌కు ప్రశంసాపత్రం

గోరంట్ల, జూన్ 20 ప్రభాతవార్త

ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సిఐ

గోరంట్ల మండల పరిధిలో క్రైమ్ కంట్రోల్ విధి నిర్వహణలో గోరంట్ల సిఐ బోయ శేఖర్ చేసిన కర్తవ్య నిర్వహణను అభినందిస్తూ జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ సిఐ శేఖర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశంలో శనివారం సిఐ శేఖర్‌కు అభినందన ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రధానంగా గోరంట్ల మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, వెహికల్ చెకింగ్ వంటి తనిఖీల్లో గోరంట్ల సిఐ శేఖర్ మెరుగైన ఫలితాలు సాధించడంతో ఈ గుర్తింపు లభించింది.

ప్రభుత్వ బడుల పరిరక్షణ మనందరి బాధ్యత

విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప జూన్ 20 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం కోణంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా

నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోవిందరాజులు, వెంకటేశులు, యోగేంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల పురోగతికి తోడ్పడాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యతఅని, విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి ప్రభుత్వ విద్యాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పాఠశాలలో 8 తరగతులకు కేవలం 4 గదులు మాత్రమే ఉన్నందున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల అవసరం ఉందని, మరిన్ని పక్కా భవనాల మంజూరుకు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ, సాయిప్రసాద్, వజీర్‌భాషా, బ్రహ్మానందరెడ్డి, చంద్రకళ, జయశ్రీ పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం 20న రెవెన్యూ దినోత్సవం - తాసిల్దార్ బ్రహ్మయ్య

రెవిన్యూ డేలో మాట్లాడుతున్న తహసిల్దార్ బ్రహ్మయ్య

కనేకల్లు జూన్ 20 ప్రభాతవార్త

స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేసియున్నారు. 238 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ డే నోటిఫికేషన్‌ను జారీచేసింది. ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కనేకల్ మండల తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూవ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటిపన్నుతో సహా రెవెన్యూశాఖ 64సేవలు అందిస్తున్నదని తెలిపినారు. రెవెన్యూ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో విజయసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విశ్వనాథ్ ఆర్ఎస్ డిటి విజయ్ కుమార్ , డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి ఈఓఆర్‌డి చంద్రమోళి వీఆర్వో పవన్‌కుమార్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కంది ,మినుము అంతర పంటగా సాగు చేయడం

బెలుగుప్ప జూన్ 20. ప్రభాత వార్త

బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామం లో కంది మరియు మినుము అంతర్పంటగా సాగు చేయడం జరుగుతున్నది. బెలుగుప్ప మండల ఎంపీపీ పెద్దనన్న గారు 70 ఎకరాలు కంది మరియు మినుము అంతర్పంటగా వేయడం జరిగినది చాలామంది రైతులు విత్తనం ఇత్యుతుండగా పరిశీలించడానికి రావడం జరిగింది అగ్రికల్చర్ ఏవో పృథ్వి సార్ గారు అదేవిధంగా దుద్దేకుంట అగ్రికల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అరుణ గారు విత్తనం పరిశీలించి మండలంలో అన్ని గ్రామాలు ప్రజలు మినము మినుము రకం పి యు 31 రకం కంది నిర్మల్ 900 రకం అంతర్ పంటగా వేసుకుంటే బాగుంటుందని సూచనలు సలహాలు చేస్తూ రైతులందరికీ అవగాహన కల్పించారు 70 ఎకరాల్లో కంది ,మినుము పంట సాగు చేస్తున్నారు మినుము పంట 70 రోజుల్లో పంట కోతకు వస్తది ఆ తర్వాత కంది ఇంకా వంద రోజులు రోజులు కాబట్టి సేద్యం చేసుకుని ఎరువులు వేసుకొని మంచి దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుంది ఈ సంవత్సరం ఎలి ఎలి నోనా ప్రభావం ఉందని వర్షాలు తక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు తక్కువ వర్షపాతం వల్ల మినుము కంది దిగుబడి తీసుకోవడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అందుకు రైతులందరూ జూన్ 15 నుంచి జూలై ఆఖరి వరకు మినుము కంది సాగు చేసుకోవచ్చని బెలుగుప్ప మండల అగ్రికల్చర్ ఏవో పృథ్వి సార్ గారు రైతులందరికీ మంచి దిగుబడి తీసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి అందరూ అంతర పంటగా సాగు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నా ఇట్లు బెలుగుప్ప మండల బెలుగుప్ప మండల ఎంపీపీ శ్రీ పెద్దన్న మరియు అదే విధంగా అగ్రికల్చర్ ఏవో అయినా పృథ్వి సార్ గారు తెలియజేయడమైనది.

అన్నదాత సుఖీభవ పీ.ఎం కిసాన్ నిధుల విడుదల

చెన్నేకొత్తపల్లి, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 2026-27 వ సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా అన్నదాత సుఖీభవ పథకం కింద, శనివారం, రైతుల ఖాతాలలో జమ అవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లి మండలంలోని అర్హులైన 9514 మంది రైతులకు 4.76 కోట్లు మరియు కేంద్ర ప్రభుత్వం అందించే పి.ఎం.కిసాన్ పథకం కింద 23 వ విడతగా అర్హులైన 8203 మంది రైతులకు 1.64 కోట్ల నగదు, రెండూ కలిపి మొత్తం 6.40 కోట్ల నిధులు విడుదల చేసిందని, ఈ నగదు శనివారం నుంచి రైతులకు తమ ఖాతాలలో జమ కానుందని మండల వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ తెలిపారు.

కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

- ఆకుపూజలు చేయించి మొక్కులు తీర్చుకున్న భక్తులు

లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి ప్రకారోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం ఆషాడ మాసం శుద్ధ షష్ఠి శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల నడుమ పల్లకీ ఉత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్గాలు, మసీదులు, ఖబరస్తాన్‌ల మీద రాజకీయాలు చేయవద్దు

-వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులకు టీడీపీ మైనార్టీ నాయకుల హితవు -పయ్యావుల సోదరుల సహకారంతోనే జైనబ్బీ దర్గాలో అభివృద్ధి జరిగిందని వెల్లడి

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మైనార్టీ నాయకులు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు దర్గాలు, మసీదులు, ఖబరస్తాన్‌ల మీద రాజకీయాలు చేసి కుల చిచ్చులు పెట్టాలన్న ఆలోచనలు మానుకోవాలని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు హితవు పలికారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మైనార్టీ నాయకులు అల్లాబకాష్, బేల్దార్‌బాషా, కట్టుబడి ఖలంధర్, ఖాదర్‌బాషా, తాజుద్దీన్, మోపిడి రఫీ, బళ్లారి జమీల్ తదితరులు మాట్లాడారు. 2017 సంవత్సరం వరకు కూడా పట్టణంలోని బీబీ జైనబ్బీ అమ్మవారి దర్గా ఆవరణం చుట్టూ మురికి, దుర్గంధంతో కూడుకొని భక్తులకు ఎలాంటి సదుపాయాలులేక, అభివృద్ధికి నోచుకోకుండా ఉండేదన్నారు. తాము నూతన కమిటీ ఎన్నికైన తరువాత భక్తుల సహకారంతో, పయ్యావుల శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్ ప్రోత్సాహంతో నూతన దర్గా నిర్మాణం, చెరువుకట్ట స్థలాన్ని దర్గా అవరణంలో కలుపుకొని లంగర్‌ఖానా షెడ్డు నిర్మాణం, ముందు వైపున బావి పూడ్చివేసి నూతన రోడ్డును నిర్మించుకోవడం, ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ప్రారంభించామన్నారు. భక్తుల తోడ్పాటు, పయ్యావుల సోదరుల సహకారంతో దర్గా పురోగాభివృద్ధికి అహర్నిషలు శ్రమిస్తుండగా 2022లో అప్పటి వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభుత్వం మనది దర్గాపై పెత్తనం కూడా మనదే ఉండాలని దర్గా కమిటీను దౌర్జన్యంగా లాక్కున్నారుగాని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ముస్లిం సామాజికవర్గానికి చెందిన అంజాద్‌బాషా నాడు ఉప ముఖమంత్రిగా ఉండగా ఆయన్ను ఏడాదికి రెండు సార్లు ఉరవకొండకు తీసుకొచ్చారుతప్ప షాదీఖానా, మసీదుల అభివృద్ధికి ఎలాంటి చొరవ చూపలేదన్నారు. ముస్లింలకు సంబంధించి ఎలాంటి అభివృద్ధి చేయకుండా నేడు పట్టణంలో అభివృద్ధి జరుగుతుంటే మతం పేరుతో రాజకీయంగా బురదచల్లె ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. చెరువును అభివృద్ధిచేసి పార్కు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ తదితర సౌకర్యాలు కల్పించడం కోసం మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ తీసుకొంటుంటే హర్షించాల్సిందిపోయి మతం పేరుతో రాజకీయాలు చేయాలని ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. లంగర్‌ఖానా షెడ్డు తొలగించి చెరువు కట్ట స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంవల్ల దర్గాకు, భక్తులకు జరిగే నష్టం, కష్టం ఏమీ లేదన్నారు. పైగా చెరువు అభివృద్ధి జరుగడంద్వారా దర్గా పరిసరాల్లో అహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి భక్తుల సంఖ్య మరింత పెరుగుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు యునస్, సాదక్‌వలి, పూల దాదు, దాదాపీర్, జాబీర్, రహిమాన్, నబీ, ముష్టూరు భాషా, షేక్షా, వడ్ల ఫయాజ్, సలాం, షేక్షావలి దావుద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు విత్తన వేరుశనగ పంపిణీ

రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

డి.హిరెహాళ్ జూన్ 20 ప్రభాతవార్త

అన్నదాతలకు చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున ప్రభుత్వం సరఫరా చేస్తున్న సబ్సిడీ విత్తన వేరుశనగను పంపిణీ చేశారు. శనివారం డి. హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామం సచివాలయంలో విత్తన వేరుశనగను సచివాలయ సిబ్బందితో కలిసి రైతులకు అందించారు. ఒక్కో రైతుకు ఒక పట్టాదార పాసుపుస్తకంకు మూడు బస్తాల వంతున 65 మంది రైతులకు 195 బస్తాలు సబ్సిడీ వి

03ATP20.qxd:03ATP20.qxd 21/06/26 10:57 PM Page 1

దళిత క్రాంతి కుమార్ ఆత్మహత్యకు పోలీసులు వేధింపులే కారణం

- ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

దళిత యువకుడు క్రాంతి కుమార్ ఆత్మహత్యకు కారణం పోలీసుల వేధింపులే కారణమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని కృష్ణలంక పోలీస్ స్టేషన్ సిఐ, పోలీసులు నెలలు తరబడి హింసించడం వల్లనే గాదే సాయి కృష్ణ మృతి చెందగా వేధింపులు భరించలేక బలవన్మరణం పాల్పడిన పేరుపోగు క్రాంతి కుమార్ కేసును సీబీఐతో విచారణ జరిపించాలని శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణంలో విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని సాకేహరి డిమాండ్ చేశారు. గాదె సాయి కృష్ణను చంపి రహస్యంగా శవాన్ని కూడా బూడిద చేయడం బాధాకరమన్నారు. మూడు నెలలుగా పోలీసులు వేధింపులు, దెబ్బలు భరించలేక పోతున్నానని చావే శరణ్యమని విషపు గుళికలు మింగి సెల్ఫీ తీసుకొని క్రాంతి బలవన్మరణంకు కార్కుడైన సిఐ నాగరాజు డిస్మిస్ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పోలీసుల కర్కష తీరుపై ఉపముఖ్యమంత్రి, హోం మంత్రి, నారా లోకేష్ ఇప్పటికీ

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

నోరు విప్పకపోవడం దారుణమన్నారు. పోలీస్ వేధింపుల బాధితులకు న్యాయం జరిగే వరకూ కుల ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమోతామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి శిరీషాల అంజి, నాయకులు ఓబులేసు, మల్లేశ్, నాగరాజు, శ్రీధర్, పవన్‌లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున

శింగనమల, జూన్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సిపిఐ రైతు నియోజకవర్గ ఉమ్మడి సమావేశానికి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు విటి రామాంజినేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సంఘం, కౌలు రైతు స ంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదిన ఛలో విజయ వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్ర మానికి జిల్లాలోని రైతులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఎన్నికల ముందు ఎన్‌డిఏ ప్రభు త్వం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు పర్చడం లేదని, వ్యవసాయం బాగుండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయ ణస్వామి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్, సిపిఐ మండల కార్యదర్శిలు పెద్దయ్య, మధు యాదవ్, బండి రామకృష్ణ, రాముడు, చేనేత మధు, ఆనంద్, లలితమ్మ, రామ, శ్రీనివాసులు, తిరుపతయ్య, చికెన్‌బాషా, మునిస్వామి, సత్తార్, గోపాల్, వన్నూరు స్వామి, రామసుబ్బారెడ్డి, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున

ప్రసంగిస్తున్న జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

హాస్టల్ అనుమతి లేకపోయినా నడుపుతున్న ఎస్సార్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐవో వెంకటరమణ నాయక్‌కి వినతి పత్రం అందజేత

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

ఎస్సార్ జూనియర్ కళాశాల హాస్టల్ అనుమతి లేకపోయినా నడుపుతున్న కళాశాల పైన చర్యలు తీసుకోవాలని వేడి నీళ్ల పేరుతో విద్యార్థుల నుండి 1750 వసూలు చేయడానికి ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పరమేష్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐవో వెంకటరమణ నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఎస్సార్ జూనియర్ కళాశాలలో మూడు బ్రాంచ్లు ఏర్పాటు చేసుకొని కేవలం డేస్ కాలర్స్‌కి మాత్రమే అనుమతి చేసుకొని హాస్టల్ బ్రాంచ్‌లు నడుపుతూ విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, నాయకులు హరికృష్ణ, సాయి, అపాన్, రాకేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ సాయి, వంశీ, గోవర్ధన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

స్టడీ లీవ్ పై బీఈడీ పూర్తి చేసిన ఉపాధ్యాయులకు రీ పోస్టింగ్‌లు ఇవ్వాలి

- యుటిఎఫ్ నేతలు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప ఈశ్వరయ్య

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

స్టడీ లీవ్ పై బీఈడీ పూర్తి చేసిన ఉపాధ్యాయులకు రీ పోస్టింగ్‌లు ఇవ్వాలని యుటిఎఫ్ నేతలు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య కోరారు. ఈ సందర్భంగా శనివారం ఇంచార్జ్ డి.ఇ.ఓని కలిసి వినతి పత్రం అందజేశారు. స్టడీలీవ్‌పై 15 మంది ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల బి.ఎడ్ పూర్తి చేసుకుని మే 26 డీఈవో ఆఫీసులో రిపోర్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. వీరికి వెంటనే రెగ్యులర్ ప్లేసులు కేటాయించాలని కోరారు. వీరు రోజు జిల్లా కేంద్రానికి రావడానికి ఇబ్బందిగా ఉందని అందుకే మండల కేంద్రంలో రోజు రిపోర్ట్ చేసుకునే అవకాశం కల్పించాలని డిఈఓని కోరారు.

డిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత : ఎంపీపీ

బుక్కరాయసముద్రం జూన్ 20 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దృఢ సంకల్పంతో పర్యావర ణాన్ని పెనుభూతంగా మారిన ప్లాస్టిక్ అరికట్టాలని ఎంపీపీ దాసరి సునీత పిలుపునిచ్చారు. శనివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో ఎమ్మెలే బండారువావణీశ్రీ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ మండల కేంద్రంలోని శిద్దరాంపురం రోడ్డు నందు చెట్లను నాటినారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్లాస్టిక్ రహిత రాష్ట్రాంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ఉన్నారన్నారు. సహజమైన వస్తువులు వాడాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతతో పర్యావరణానికి పెనుభూతంగా మారిన ఈ ప్లాస్టిక్నుఉ అరికట్టాలన్నారు. గ్రీనన షాపును ఏర్పాటుచేసి ప్లాస్టిక్ వస్తువులకు కూరగాయ లను ఇచ్చేవిధంగా ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సదాశివా, డిప్యూటీ ఎంపీడీవో సుకన్య, పంచాయితీ కార్యదర్శి పెద్దప్రీనివాసులు, టిడిపి నాయకులు పెద్దప్ప, బాబావలి, బుల్లే నారాయనస్వామి, అధికారులు పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

గ్రీన్ షాపులో కూరగాయలను సరఫరా చేస్తున్న ఎంపీపీ సునీత

దానిమ్మ పంటలో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులు సాదించవచ్చ

-మండల ఉద్యాన అధికారి శైలజ

బుక్కరాయసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త

దానిమ్మ పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాదించవచ్చనని మండల ఉద్యానశాఖ అధికారి శైలజ, ఉద్యాన ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామంలో రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మొక్కల ఎంపికలో భాగంగా దానిమ్మను ప్రవర్తనం ద్వారా మంచి దిగుబడినిచ్చే ఆరోగ్యవంతమైన మొక్కలు గాలి అంట్లు, డిష్యూ కల్చర్ మొక్కలు మొట్టమొదటగా జైన్, క్యాడిలా కంపెనీద్వారా ప్రవ ర్తన అవుతాయని తెలిపారు. మంచి దిగుబడి రకం వాతావరణం అనుగుణంగా బగువ రకం వైరైటీ అనుకూ ల మైనది. ఎరువుల యాజమాన్యం డ్రిప్ ద్వారా పంట పెరిగే దశలో 19:19:19-1.5 కేజీల అమ్మోనియం సల్ఫేట్, 0.5 కేజీల 12:61:00-0.5 కేజీ తగిన మోతాదుని పంపించాలి, కాయ సైజు నాణ్యత పెంచడానికి తప్పనిసరిగా పూత కాయలను తిన్నింగు చెట్టు వయసును బట్టి చేపట్టాలన్నారు. 3 సంవత్సరాలనుండ 7 సంవత్సరాల వరకు 30-50 కాయవ వరకు ఉండవచ్చ అని రైతులు కాయ పగలను నివారన అడగక కాయ ఎదిగే దశలో ఎకరాకు 100 గ్రామాల బోరాను 100 లీటరులో కలిపి కాయల పై పిచికారి చేయ వలెను. దానిమ్మలో ప్రధాన సమస్య అయిన బ్యాక్టీరియా తెగులు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో రైతుసేవా సిబ్బంది ఇరాఫన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సర్ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ

శింగనమల, జూన్ 20 ప్రభాతవార్త

శింగనమల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సర్-2026 సర్వేలో భాగంగా శనివారం ఎన్యుమరేషన్ ఫారాలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసినట్లు ఇడిటి ఖానుం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, గార్లదిన్నె మొత్తం ఓటర్ల సంఖ్య 46,222 దాంట్లో 28,903 డిజిటలైజేషన్ చేసిన సంఖ్య 145, శింగనమల ఓటర్ల సంఖ్య 34,218, పత్రాల పంపిణీ 22,419, డిజిటలైజేషన్ చేసిన సంఖ్య 114, బుక్కరాయ సముద్రం మొత్తం ఓటర్ల సంఖ్య 62,201 పత్రాల పంపిణీ 28,948, డిజిటలైజేషన్ 44, నార్పల 47,257 ఓటర్లు ఉండగా పత్రాల పంపిణీ 26,739 డిజిటలైజేషన్ చేసినది 330, పుట్లూరు మొత్తం ఓటర్ల సంఖ్య 31,261, పత్రాల పంపిణీ 19,959, డిజిటలైజేషన్ 239, యల్లనూరు 29,197, పత్రాల పంపిణీ 20,409, డిజిటలైజేషన్ 125 చేసినట్లు ఆమె తెలిపారు.

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల

- ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, జూన్ 20 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా 2026 సంవత్సరంకు సంబంధించి అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ నిధు లు శనివారం రాష్ట్ర ప్రభు త్వం విడుదల చేసి నట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్ తెలిపారు. 2026 సంవత్సరం అన్నదాత సుఖీ భవ మొదటి విడతల రూ.5వేలు, పిఎం కిసాన్ 23వ విడత కలిపి మొత్తం రూ.7వేలు సంబంధిత రైతు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద అర్హత కలిగిన కుటుంబాలు 8,688/-, పీఎం కిసాన్ మొదటి విడత 1.65 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద 4.34 కోట్లు మొత్తం రూ.6కోట్లు శని వారం రైతుల ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు.

ఏఓ అన్వేష్‌కుమార్

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన మాజీ సర్పంచు

బుక్కరాయసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త

దుర్గం ప్రాథమిక పాఠశాల్లో చదువుచున్న విద్యార్థులకు మాజీ సర్పంచు సాకే రామాంజనేయులు విద్యాచేయూత అందించారు. తన తండ్రి క్రీ,శే, సాకే పోతులయ్య జ్ఞాపకార్థం తన కుమారులు పాఠశాల విద్యార్తులకు పెన్నులు .పెన్సిళ్లు, ఇతర విద్యాసామగ్రి పంపిణీచేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావవిఆలన్నారు. విద్యే భవి ష్యత్తు బలమైన ఆయుధం అని అన్నారు. విద్యార్తులకు చదువుకు అవసరమైన ప్రోత్సహం అందించడంలో తన వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు సంజీవరాయుడు, వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ, రమేషఎడ్డి, కుటుం బ సభ్యలు కిరణ్‌కు మార్, పెద్దక్క, తదితిరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు మాట్లడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభి వృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని మాజీ సర్పంచు రామాంజినేయులను అభినందించారు.

విద్యార్థులు విద్యాసామగ్రిని చూపుతున్న దృశ్యం

శింగనమలలో ఘనంగా రెవెన్యూ డే

శింగనమల, జూన్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో శనివారం రైతుల, ప్రజల నిరంతర సేవలో మమేకమైన రెవెన్యూ శాఖ యొక్క రెవెన్యూ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శేషారెడ్డి, ఈట ిటి ఖానుం, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు శేషారెడ్డి

వైసిపి బలోపేతంలో సోషల్ మీడియా ఎంతో కీలకం

- జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా ఎంతో కీలకమని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి పేర్కొన్నారు. వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలుగా నియమితులైన సజ్జల విష్ణువర్ధన్‌రెడ్డి, కెసి.శ్రీకాం త్‌లో, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. తమ నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షలు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, బూత్ విభాగం జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, వైసిపి నేతలు క్రాంతి జాన్ వెస్లీ, వినీత్, కైలాష్, ఆసీఫ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : వడ్డే సిమెంట్ పోలన్న

అనంతపురం కల్చరల్, జూన్ 20 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల ఖాతాల్లో రూ.3,125 కోట్ల నిధులను నేరుగా జమ చేయడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేస్తోం దన్నారు. ముఖ్యంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ నిధులను అందిస్తూ డబుల్ సర్కార్ ద్వారా రైతులకు మరింత భరోసా కల్పిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా రైతుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వమేనని వడ్డే సిమెంట్ పోలన్న స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న వడ్డే సిమెంట్ పోలన్న

జన విజ్ఞాన వేదిక బలోపేతానికి సహకరించండి

- జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.భాస్కర్

రాప్తాడు, జూన్ 20 ప్రభాతవార్త

శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికలో భాగస్వాములై, బలోపేతానికి సహకరించాలని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ కోరారు. శనివారం రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో జెవివి సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, దేశ సర్వజన ఆసుపత్రి వద్ద రోగుల బంధువులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మేకా చంద్రబాబు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టీడీపీ యువ నాయకులు జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. దూరప్రాంతాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు అన్నదానం ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. నారా భువనేశ్వరి ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, ఆమె స్ఫూర్తితోనే తాము ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఎందరికో ఆదర్శంగా నిలిచిన నారా భువనేశ్వరి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ నాగభూషణం, 24వ డివిజన్ యనిట్ ఇన్‌చార్జ్ బెస్త అశోక్ కుమార్, జనసేన 24వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దిలీప్ కుమార్, బెస్త సూర్యనారాయణ, బెస్త రాజు, బెస్త నారాయణ స్వామి, బెస్త ఆనంద్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం దృశ్యం

దానిమ్మ పంటలో యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులు సాదించవచ్చ

-మండల ఉద్యాన అధికారి శైలజ

బుక్కరాయసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త

దానిమ్మ పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాదించవచ్చనని మండల ఉద్యానశాఖ అధికారి శైలజ, ఉద్యాన ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామంలో రైతుసేవా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మొక్కల ఎంపికలో భాగంగా దానిమ్మను ప్రవర్తనం ద్వారా మంచి దిగుబడినిచ్చే ఆరోగ్యవంతమైన మొక్కలు గాలి అంట్లు, డిష్యూ కల్చర్ మొక్కలు మొట్టమొదటగా జైన్, క్యాడిలా కంపెనీద్వారా ప్రవ ర్తన అవుతాయని తెలిపారు. మంచి దిగుబడి రకం వాతావరణం అనుగుణంగా బగువ రకం వైరైటీ అనుకూ ల మైనది. ఎరువుల యాజమాన్యం డ్రిప్ ద్వారా పంట పెరిగే దశలో 19:19:19-1.5 కేజీల అమ్మోనియం సల్ఫేట్, 0.5 కేజీల 12:61:00-0.5 కేజీ తగిన మోతాదుని పంపించాలి, కాయ సైజు నాణ్యత పెంచడానికి తప్పనిసరిగా పూత కాయలను తిన్నింగు చెట్టు వయసును బట్టి చేపట్టాలన్నారు. 3 సంవత్సరాలనుండ 7 సంవత్సరాల వరకు 30-50 కాయవ వరకు ఉండవచ్చ అని రైతులు కాయ పగలను నివారన అడగక కాయ ఎదిగే దశలో ఎకరాకు 100 గ్రామాల బోరాను 100 లీటరులో కలిపి కాయల పై పిచికారి చేయ వలెను. దానిమ్మలో ప్రధాన సమస్య అయిన బ్యాక్టీరియా తెగులు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో రైతుసేవా సిబ్బంది ఇరాఫన్, రైతులు తదితిరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ధర్నా

అనంతపురం జూన్ 20 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నగర జనాభా దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను పెంచాల ని, ఇంజనీరింగ్ కార్మికులపై పని ఒత్తిడి తగ్గించాలని, శానిటేషన్ కార్మికులకు పనిచేసేందుకు పని ముట్లు ఇవ్వాలని, స్కూల్ స్వీపర్ వాచ్ మెన్ ఫుల్ టైం కంటెంట్స్ వర్కర్స్‌గా గుర్తించాలని, వేతనాలు పెంచా లని, మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికులం దరికి ఒకటే వేతనాలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండి రిటైర్డ్ అయి, మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశమే ఇవ్వాలని శనివారం నుండి దశలవారి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏఐటియుసి నాయకులు తెలిపారు. నగరపాలక సంస్థ ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జగన్ ప్రభుత్వంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల పైన సమ్మె చేస్తుంటే సమ్మె గుడారం దగ్గరకు వచ్చి మీ సమస్య మేం పరిష్కరిస్తాం సమస్యమా సమస్యగా తీసుకుంటామని మాతో మాట్లాడిన చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఈరోజు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సెక్టర్ లనే రాష్ట్రంలోకి వచ్చే విధంగా అజెండా తీసుకొని, కార్మికుల సమస్యలు పరిష్కరించే అజెండా పూర్తిగా పక్కకు నెట్టారు. కార్మికులందరూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఎక్కడ కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపన్న పోలేదని ఆయన ధ్వజమెత్తారు. ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం దగ్గర జరగబోయే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం. కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి చిరంజీవి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శివకృష్ణ, వేణుగోపాల్ రామంజి నాగేంద్రబాబు, తిరుమలయ్య, హసేన్, లక్ష్మి, దేవమ్మ,, కాంతమ్మ, తిప్పమ్మ, అంజనమ్మ, వీర నారాయణస్వామి, నాగరాజు వరలక్ష్మి కుళ్లాయప్ప చాంద్బాషా ఆదిలక్ష్మి తిమ్మప్ప సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఏఐటియుసి అనుబంధ మున్సిపల

04ATP20.qxd:04ATP20.qxd 21/06/26 10:51 PM Page 1

విలేకరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూన్ 20 ప్రభాతవార్త:
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టులు కీలక భూమిక పోషిస్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.పాత్రికేయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంత పురంలోని ఎస్ఆర్ గ్రాండ్‌లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "సమాజంపై సోషల్ మీడియా ప్రభావం" అంశంపై సెమినార్‌లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ చీఫ్ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌లతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపే తానికి మీడియా ఎంతో అవసరమని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణా మాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తు న్నారని కొనియాడారు. విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగు ణంగా పాత్రికేయులు తమ నైపుణ్యాలను మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా విస్తృతంగా ప్రభావం చూపుతున్న ప్రస్తుత పరిస్థితు ల్లో వార్తల ప్రామాణి కతను కాపాడటం జర్నలిస్టు లపై ఉన్న ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు. వేగం కంటే విశ్వ సనీ యతకు ప్రాధా న్యతనిస్తూ ప్రజలకు నిష్పక్షపాత, ఖచ్చితమై న సమా చారాన్ని అందించాలని సూచిం చారు. సోషల్ మీడియా ద్వారా సమాచార వ్యాప్తి వేగవం తమైన ప్పటికీ, తప్పుడు ప్రచారాలను అరికట్టడంలో ప్రధాన స్రవంతి మీడియా మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంద న్నారు. సమాజం లో చైతన్యం, పారద ర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్ష ణలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. ఈ సెమి నార్‌లో జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విలేకరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

రెండవరోజు కొనసాగిన 'ప్రజా దర్బార్'
-సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 2ఏ ప్రభాతవార్త
జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోగల తన క్యాంపు కార్యాల యంలో శనివారం రెండవ రోజు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గం నుండే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజా సమ స్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తోందన్నారు.

ప్రజలతో సమస్యలు తెలుసుకొని వినతిపత్రాలు స్వీకరిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృశ్యాలు

వెటర్న్ జర్నలిస్టులకు పింఛన్ ఇవ్వాలని మంత్రి పయ్యావులను కోరిన సీనియర్ జర్నలిస్టులు

అనంతపురం, జూన్ 20(ప్రభాతవార్త బ్యూరో)
సీనియర్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలుసమస్యలు పరిష్కరించాలని, వెటరన్ జర్నలిస్టులకు పింఛన్ ఇవ్వాలని పలువురు సీనియర్ పాత్రికేయుల బృందం శనివారం అనంతపురంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబును కలిసి విన తి పత్రాలను సమర్పించారు. ముఖ్యంగా వెటరన్ జర్నలిస్టులకు గౌరవ పిం ఛన్ మంజూరు చేయాలని, ఇతర అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలి స్టులకు గౌరవ పింఛన్ ఇస్తున్నాయని విన్నవించారు. వృద్ధాప్యంలో ఆరోగ్య పరంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సా యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉచిత వైద్య సదుపాయం ఉచిత వైద్య భీమా సదుపాయం కల్పన కోసం చర్యలు తీసు కోవాలని, కరోనా సమయంలో ఆరోగ్య సమస్యలతో మృతిచెం దిన పాత్రికేయుల కుటుంబా లను ఆదుకోవాలని సీనియర్ జర్నలి స్టులు ఆజాద్, మార్క ండేయులు , విశ్వనాథ్, ప్రభాక ర్ నాయుడు, కే.ఎల్. ఎన్ ప్రసాద్, యాడికి చంద్రశే ఖర్, దాస్ ,మారుతి ప్రసాద్, బావి శెట్టి, తదితరులు మం త్రిని కలిసి వినతి పత్రం ద్వారా కోరారు.

మంత్రికి వినతి పత్రం సమర్పిస్తున్న సీనియర్ జర్నలిస్టులు

అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవు
కక్కలపల్లి కాలనీలోని 2అంగన్వాడి కేంద్రాల పరిశీలించినలో ఎమ్మెల్యే సునీత.

అనంతపురం రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :
అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు.స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని 2అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వంటగది, భోజన ఏర్పాట్లు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరవుతున్నారు.. వారికందించే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా లేదా వంటి అంశాలను కూడా తెలుసుకున్నారు. అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే లో కూడా పాల్గొని. పిల్లలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించి, భోజనం తినిపించారు. అలాగే ఎమ్మెల్యే సునీత కూడా పిల్లలతో పాటు భోజనం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యల గురించి ఆరా తీయగా.. ప్రహరీ గోడ లేక పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ రెండు అంగన్వాడి కేంద్రాలతో పాటు గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ అన్నీ పక్క పక్కనే నిర్మించడం వలన ఇబ్బంది తలెత్తుతోందన్నది గమనించారు. వెంటనే మండల అధికారులను, ఇంజనీర్లను పిలిపించి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంత నిధులు అవసరం కావచ్చని అడిగారు. దీనికి సుమారు 10లక్షలతో కాంపౌండ్,వాల్,నిర్మించవచ్చని అధికారులుతెలిపారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ప్రభు త్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆరోగ్యం,వారికిపౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ఇలాంటి సమయ ంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఒకతప్పుచేసినా..ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. ఇలాంటి వాటిని సహించబోమన్నారు. ప్రతి సమ స్యను సీరియస్ గా తీసుకోవాలి .ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సీరియస్ గా తీసుకుని పరిష్కరి ంచాలని ఎమ్మెల్యే పరిటాలసునీత సూ చించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమ స్యలను ఎమ్మెల్యే సునీతతో చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ.. కొన్నింటికి అక్కడి కక్కడే పరిష్కారం చూపించారు. ఇందులో ప్రధానంగా భూ సమ స్యలు, పింఛన్లు, వ్యవసాయ పరికరాలు కావాలని, ఉద్యోగాలు, పాఠశా లల్లో అడ్మిషన్ల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకుని వాటిని నిర్దేశిత సమయం లోపరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమయ్యే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అలాగే పదే పదేప్రజలనుకార్యాలయాల చుట్టూ తిప్పించకోవద్దని ఎమ్మెల్యేసునీత సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, మండల కన్వీనర్, జింకసూర్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడి పిల్లలకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- 8 గంటల విధులు, ఆప్రాన్ తప్పనిసరి - పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారుల సమావేశంలో కమిషనర్ హెచ్చరిక

అనంతపురం జూన్ 20 ప్రభాతవార్త
పారిశుధ్య నిర్వహణలో కఠిన చర్యలు తప్పవని జస్వంత్ రావు పర్యవే క్షణ అధికారులను హెచ్చరించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశపు హాలులో సానిటరీ ఇన్స్పెక్టర్లు, సానిటరీ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మి కులు విధులు ఎనిమిది గంటలు నిర్వహించాలని, విధుల్లో అప్రాన్ తప్ప నిసరిగా ధరించాలన్నారు. ప్రతి కార్మికుడు ఉదయం 5:30 నుండి 10:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పని చేయాలి.యూనిఫాం: డ్యూటీ సమయంలో ప్రతి వర్కర్ తప్పనిసరిగా ఆప్రాన్ ధరించాలి. సిబ్బంది గుర్తింపు, పర్యవేక్షణ సులభతరం కోసం ఈ నిబంధన బిగించారన్నారు.
మీకు బాధ్యత లేదా? ఈ వ్యవస్థను మార్చాలి" అని కమిషనర్ సిబ్బందిని హెచ్చరించారు. నిర్లక్ష్యం, గైర్హాజ రును ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.పారిశుధ్యం మెరుగుపరి చేందుకు బి డబ్ల్యూ ఒ బల్క్ వేస్ట్ జనరేట్ పై శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా చెత్త సేకరణ, వీధుల శుభ్రత, డ్రైనేజీ క్లీనింగ్ పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా శానిటరీ ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు ఫీల్డ్‌లో స్వయంగా పర్యవేక్షించి కమిషనర్‌కు నివేదికలు సమ ర్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటింటా చెత్త సేకరణ జరు గుతుంది. అయితే ఒక వేళ డోర్ టు డోర్ వెహికల్ రాకపోయినా మరు సటి దినము డోర్ టు డోర్ వెహికల్ కి చెత్త అంది ంచాలని, పారిశు ద్ధం మెరుగు పరచడానికి ప్రజలు సహకారం కూడా ముఖ్యమని కమిషనర్ విజ్ఞప్తి చేశారు..కాలుష్య నియంత్రణ మండలి అధికారి పాల్గొనడంతో నగరంలో ప్లాస్టిక్, చెత్త డంపిం గ్, డ్రైనేజీ కాలుష్య నివారణ చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశానికి హాజరుకాని ఒక శానిటరీ ఇన్స్పె క్టర్, 17 మంది స్వర్ణ వార్డు శానిటేషన్ కార్యదర్శులకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ సునీత, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

పారిశుధ్ధ సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్,

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల -ఎమ్మెల్యే కందికుంట

తలుపుల, జూన్20, ప్రభాతవార్త:
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలోఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రాంగణంలో నిర్వ హించిన అన్నదాత సుఖీభవ - 202627 మొదటి విడత, పీఎం కిసాన్ 23వ విడత నిధుల విడుదలకార్యక్రమంజరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాగుభూమి కలిగిన ప్రతి రైతు కుటుంబంతో పాటు అటవీ భూములను సాగు చేస్తున్న కుటుంబాలకు కూడా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.14 వేల రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేల రూపాయలు అందజేస్తూ మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని రైతులకు అందిస్తోందని తెలిపారు. 202627 సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా అన్నదాత సుఖీభవ కింద రూ.5,000, పీఎం కిసాన్ కింద రూ.2,000 చొప్పున కదిరి నియోజకవర్గంలోని 47,441 మంది అర్హులైన రైతులకు మొత్తం రూ.31.34 కోట్ల నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. అనంతరం 2026 ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన వేరుశెనగ, కంది విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకరవీర ప్రసాద్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ ముబారక్ జయచంద్ర. రామ్మోహన, రఘునాథ్ రెడ్డి, రాజారెడ్డి పురుషోత్తం రెడ్డి, తాసిల్దార్ మురళీకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓశ్రీనివాసరెడ్డివ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విత్తన వేరుశెనగకాయలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఎస్.ఐ. డి.నగేష్‌ను మర్యాదపూర్వకంగా సన్మానించిన భాష్యం బాలకృష్ణ,కల్లూరు రామ మోహన్ (మహేష్ ట్రేడర్స్)

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- ఓడీసిని ఓవరాల్ డెవలప్‌మెంట్ క్లీన్‌నెస్‌గా మార్చుదాం
- స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూన్ 20, ప్రభాతవార్త :
ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపు నిచ్చా రు. శనివారం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛా ంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునా థరెడ్డిలు పాల్గొన్నారు. స్థానిక చెరువు మరవ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం, ముళ్ల కంపలను తొలగింపు కార్యక్రమంలో పాల్గొ న్నారు. చెరువు పరిసరాలను పరిశీలించి చెరువులో వ్యర్థాలు వేకుండా సుందరంగా తీరి చ్చిదిద్దాలను కలెక్టర్ అధికారులను అదేశించారు. క్లీనికల్ ల్యాబొరేటరీని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలసి అంబేద్కర్ సర్కిల్‌లో మానవాహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రతిజ్ఞ చేశారు. జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణాకి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల న్నారు. ప్లాస్టిక్ వాడకంతో ప్రాణాంతక క్యాన్సర్‌లు వస్తాయన్నారు. అభి వృద్ధి, సౌలభ్యం కోసం మనం ప్లాస్టిక్‌తో తయారు చేసిన వాటర్ బాటిల్లు, గ్లాసులు, ఇతర క్యారీ బ్యాగులు వాడి పర్యావరణాన్ని కాలుష్యం చేసు న్నామన్నారు. మన పూర్వీకులు మట్టి పాత్రల్లో వంటలు చేసి తినడం కారణ ంగా వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారన్నారు. నేడు ప్లాస్టిక్ విరివిగా వాడ టం అవి భూమిలోకి చేరి చిన్నచిన్న మైక్రో ప్లాస్టిక్‌గా మారి నీటిలో కలుస్తున్నా యన్నారు. ప్లాస్టిక్‌ను నిర్మూలించడమే లక్ష్యంగా అందరూ పాటు పడాలని వారు కోరారు. యువత, ప్రజలు, అధికారులు అందరి భాగస్వా ములై ఓవరా ల్ డెవలప్‌మెంట్ క్లీన్‌నెస్‌గా ఓడీసి మార్చాలని సూచించారు. ప్లాస్టిక్ వల్ల ప్రాణకోటికి జరిగే హానిపై జడ్పీహైస్కూల్ విద్యార్థులు లఘు నాటికను కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె ఆసక్తి తిలకించి విద్యారు లను అభినం దించారు. ఇదే సందర్భంలో స్వచ్ఛ, పారిశుధ్య కార్మికులను శాలువలు, పూలమాలలు వేసి సన్మానించి సత్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన ఇండెక్స్ స్టవ్‌లను కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పీడి ప్రమీల అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. డొకా 2 సీతమ్మ మధ్యాహ్న భోజ న పథకంలో భాగంగా విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీపిఓ సమత, మండల ప్రత్యేక అధికారి రాజేంద్రరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ శివరాంప్రసాద్‌రెడ్డి, డిఎల్‌డీఓ రఘునాథ గుప్తా, డిప్యూటి ఎంపీడీఓ అంజి నప్ప, కన్వీనర్ జయ చంద్ర, రాష్ట్ర టీడిపి కార్య నిర్వాహక కార్యదర్శులు ఎల్ఐసి నరసింహులు, సామకోటి ఆదినా రాయణ, ఎంపీటీసి శ్రీనివాసులు, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబు ళరెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు బొడ్డు జయన్న, సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాష, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరక్టర్‌లు నిజాం, సురేష్, మస్తానమ్మ, ప్రవీణా గోపి నాథ్‌రెడ్డి, నాయకులు జాకీర్, ఇడగట్ట ఆంజనేయులు, ఇర్షాద్, బాలక్రిష్ణారెడ్డి, కుమార్ రాయల్, శ్రీనివా సరాయల్, ఆవుల గంగులప్ప, కొండే ఈశ్వరయ్య, రాజారెడ్డి, సంగాల శ్రీనివాసలు, పొగాకు షానవాజ్‌తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయాలి
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్

ఓబుళదేవరచెరువు, జూన్ 20, ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగులు బాధ్య తాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసా ద్ సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లా డుతూ... మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారిం దన్నారు. మురుగునీరు రోడ్లపై పారడం రహదారిపై వెళ్లే బాటసా రులపై మురుగు నీరు పడడం నిత్యం జరుగుతోందన్నారు. చెరువు చుట్టు పక్కల ముల్ల కంపలు, చెత్తాచెదారం నిండిపోయి దోమలకు నిలయాలు మారా యన్నారు. ప్రజల సహకారంతో అధికారులు బాగస్వాములై చుట్టప క్కల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడు తూ....ప్రధాన రహదారిపై అక్రమ కట్టడాలు తొలగించి, పాఠశాల కు వెళ్లే రహదారిని విస్తరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై మురుగునీరు, చెత్త, వ్యర్థాలు వేసే వ్యక్తులకు నీటి, విద్యుత్ కనెక్షన్ కట్ చేయాలని గ్రామ కార్యదర్శిని అదేశించారు. అదే విధంగా మహమ్మదాబాద్ క్రాస్‌లో ఏర్పాటు చేసిన ఐసి డిఎస్ కార్యాలయాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాల డైరీ భవనంలోకి మార్చాలని పీడీ ప్రమీలకు ఆదేశించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ బ్బందులు పడుతున్నామని రైతులు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే సింధూరరెడ్డికి ఫిర్యాదు చేశారు. పలు కాలనీల్లో వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, ఏర్పాటు చేయా లని కోరిన ప్పటికి మండల విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి పట్టిం చుకోలేదని కలెక్టర్‌కు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే కఠిన చర్యలు తీసుకు ంటామని ఎమ్మెల్యే సింధూ రరెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్ హెచ్చరించారు. ఈ సమావేశం లో మండల స్పెషల్ ఆఫీసర్ రాంజేంద్రనాథ్ రెడ్డి, డీపిఓ సమత, తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ శివరాం ప్రసాద్‌రె డ్డితో పాటు అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, జూన్ 20 ప్రభాతవార్త
చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో రైతులకు అందు తున్నంత ఆర్థిక సాయం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కెంచానపల్లిలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ప్రభుత్వం విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 42 వేల మంది రైతులకు అన్నదాత సుఖీ భవ ద్వారా రూ.91.75 కోట్లు అందించామని, తాజాగా మరో రూ.28.8 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇవే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీల కింద రూ.40 కోట్లు, వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా సబ్సిడీల రూపంలో మరో రూ.30 కోట్లు రైతులకు అందాయని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గ రైతులకు సుమారు రూ.200 కోట్ల మేర ప్రభుత్వ సహాయం చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొం టున్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ రూపాల్లో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రైతు సంక్షేమంతో పాటు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ... దీపం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కు వివరించేందుకు "ఇంటింటికి వెళ్ళే" కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభి స్తున్నామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్తగా తక్కువ ఖర్చు, నీటితో సాగయ్యే కంది, ఆము దం, కొర్ర, జొన్న, ఉలవ వంటి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచిం చారు. అధిక నీరు, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకపోవడం మంచిదని గుర్తు చేశారు. ప్రజల కు మంచి పాలన అంది స్తున్న చంద్రబాబు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కొనసాగాలని కోరారు. కనీసం 15 ఏళ్ల పాటు ఆయన రాష్ట్రానికి ముఖ్యమ ంత్రిగా కొనసాగే అవకాశం కల్పి స్తూ నిండు మనసుతో ఆశీర్వదిం చాలని ఎమ్మె ల్యే కాలవ